## ఎన్నికల వ్యయాన్ని సమగ్రంగా నమోదు చేయాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకుడు నిమ్‌జే



నిడమనూరు ఆర్ఓ కార్యాలయంలో మాట్లాడుతున్న పరిశీలకుడు నిమ్‌జే, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నిడమనూరు అక్టోబర్ 3 : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని సమగ్రంగా నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు డీఎం నిమ్‌జే ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్‌తో కలిసి శుక్రవారం మండల కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఎన్నికల నియమావళి అమలుకు తీసుకుంటున్న చర్యలు, ప్రత్యేక బృందాల పని తీరును సమీక్షించారు. సువిధ, సీ విజిల్, హెల్ప్ డెస్క్ విభాగాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని, అభ్యర్థుల బ్యాంక్ ఖాతాల నిర్వహణ, ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్, తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, సిబ్బంది ఉన్నారు.

### నామినేషన్ కేంద్రం పరిశీలన

మిర్యాలగూడ/దేవరకొండ : మిర్యాలగూడ, దేవరకొండలోని నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకుడు డీఎం. నిమ్‌జే, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఎఫ్‌ఎస్‌టీ, వీవీటీ, వీఎస్‌టీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. అభ్యర్థుల ప్రచార సరళిని, వారు వాడుతున్న ప్రచార వాహనాలు పరిశీలించి ప్రతిరోజు నివేదిక అందించాలని సూచించారు. అభ్యర్థుల కదలికపై నిరంతరం పటిష్టమైన నిఘా ఉంచాలన్నారు. వారి వెంట ఆర్డీఓ శ్రీరాములు, తాసీల్దార్ సంతోష్‌కిరణ్

## బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే భగత్ పరామర్శ

నిడమనూరు, నవంబర్ 3 : మండలంలోని రేగులగడ్డ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సోమనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాతృమూర్తి రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ శుక్రవారం గ్రామానికి వెళ్లి రాములమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ జంగిలి రాములు, ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ జాల పాపయ్య యాదవ్, నాయకులు రాం అంజయ్యయాదవ్, ఉప సర్పంచ్ వెంకట్, శివశంకర్, పిల్లిశంకర్, ఈశ్వర్, ఈదయ్య, కొండల్ ఉన్నారు.

త్రిపురారం : మండలంలోని బొర్రాయిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కత్తి ఎల్లయ్య శుక్రవారం మృతిచెందాడు. ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గ్రామానికి వెళ్లి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయరాంనాయక్, నాయకులు బిట్టు నర్సయ్య, రాయనబోయిన వెంకటేశ్వర్లు, సర్పంచులు ఉన్నారు.

## ఎమ్మెల్యే నోముల భగత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవినాయక్


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవినాయక్

పెద్దవూర, నవంబర్ 3 : బీఆర్ఎస్‌తోనే నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్‌వీ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ రవినాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. 60 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ చేయలేని అభివృద్ధిని సీఎం కేసీఆర్ కేవలం పదేండ్లలోనే చేశారన్నారు. 500 జనభా కలిగిన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేశారన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్వీ నాయకులు తరి వెంకటయ్య, జిల్లా కొండల్, ఆంజనేయులు, తరుణ్, సైదులు, గణేశ్, రమేశ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- తాసీల్దార్ తౌఫిక్ అహ్మద్


గుర్రంపోడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తాసీల్దార్ తౌఫిక్ అహ్మద్, ఎంపీడీఓ శ్రీపాదసుధాకర్

గుర్రంపోడు, నవంబర్ 3: మండలంలోని గుర్రంపోడు, జిన్నాయిచింత, కాచారం, చామలోనిబావి, కొయిగూరోనిబావి, కొప్పోలు గ్రామాల్లో సెర్ప్, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ మహ్మద్ తౌఫిక్ అహ్మద్, ఎంపీడీఓ శ్రీపాదసుధాకర్ అన్నారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ప్రస్తుతం ఐకేపీల ద్వారా 6 కేంద్రాలను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఏపీఎం కె. దివ్య, సీసీలు రాజేశ్వరి, శేఖర్, సంఘం అధ్యక్షురాలు యాదమ్మ, వీఓఏలు శంకర్, నాగమణి పాల్గొన్నారు.

# రైతు బంధు వద్దన్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలె

- బీఆర్ఎస్ పాలనలోనే నాగార్జునసాగర్ అభివృద్ధి
- ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్
- కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరికలు


హాలియా : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

హాలియా, నవంబర్ 3 : రైతుబంధు పథకం వద్దని, వ్యవసాయానికి మూడు గంటలు మాత్రమే చాలని.. రైతులను ఎద్దేవా చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పిలుపునిచ్చారు. నిడమనూరు మండలం రాజన్నగూడెం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి ఎమ్మెల్యే నోముల భగత్‌తో పాటు ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే నాగార్జునసాగర్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. 35 ఏండ్ల పాటు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన జానారెడ్డి నియోజకవర్గానికి చేసిందేమి లేదన్నారు. ఇప్పుడు ఆయన కొడుకు వచ్చి కొత్తగా చేసేదేమీ లేదన్నారు. పార్టీలో చేరిన వారిలో పాక పాపయ్య, నిడమనూరు మండల మైనార్టీ నాయకుడు షరీఫ్‌తో పాటు మరో 30 కుటుంబాలు ఉన్నాయి. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మండలి చిన లింగయ్య, మార్కెట్ వైస్‌చైర్మన్ ఆడెపు రామలింగయ్య, సర్పంచులు జానయ్య, తుడుం ముత్తయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, జంజలి రవీందర్, గోవింద్, నాగరాజు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో 40 కుటుంబాలు చేరిక

త్రిపురారం : మండలంలోని అంజనపల్లి, రాగడప గ్రామాలకు చెందిన 40 కుటుంబాలు శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి ఎమ్మెల్యేతో పాటు ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. రైతులకు 24 గంటల కరెంట్ అందించడంతో పాటు వారికి పంట పెట్టుబడి, బీమా అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగేందుకు ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను మూడోసరి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రతి గడపకూ చేరవేసి నాగార్జున సాగర్ ఎమ్మెల్యేగా నోముల భగత్‌కుమార్ మరోమారు భారీ మెజార్టీతో గెలుపొందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ గజ్జల నారాయణమ్మ, ధర్మారెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, బుర్రి వెంకయ్య, జంగిలి శ్రీనివాస్, రేపాల నాగయ్య, పోషబోయిన సైదయ్య, దైద రవి, శ్యాంసుందర్‌రెడ్డి, బైరం కృష్ణ, కలకొండ వెంకటేశ్వర్లు, జార్జ్ రవి, బాతుకు నాగయ్య, వంగూరు సైదయ్య, పల్లపు శ్రీను పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి

గుర్రంపోడు, నవంబర్ 3 : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. అనంతరం మండలంలోని కాచారం గ్రామానికి చెందిన పది కుటుంబాలు, పోచంపల్లికి చెందిన పది కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో సంక్షేమ పథకం అందని గడప లేదన్నారు. పథకాల లబ్ధిదారులందరూ బీఆర్ఎస్‌వైపే ఉన్నారన్నారు. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీధనుంజయ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్ష, కార్యదర్శులు గజ్జెల చెన్నారెడ్డి, రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడు వెలుగు రవి, ఎంపీటీసీలు, సర్పంచులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


గుర్రంపోడు : బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే భగత్‌కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

## వరి కోతలు వాయిదా వేసుకోవాలి

- కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు

త్రిపురారం, నవంబర్ 3 : రాబోయే ఐదు రోజుల పాటు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించినందున రైతులు అప్రమత్తంగా ఉండాలని కంపాసాగర్ కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. వరి కోతలు వాయిదా వేసుకోవాలని, ఒకవేళ కోసినట్లయితే ధాన్యం తడువకుండా ఎత్తైనా ప్రదేశాల్లో నిల్వ ఉంచి పట్టాలు కప్పుకోవాలని పేర్కొన్నారు. వరి పొలంలో పురుగు మందులు పిచికారీ చేయవద్దని సూచించారు.

## సీఎం కేసీఆర్ పాలనలోనే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు


కృష్ణానదిలో చేప పిల్లలను వదులుతున్న నందికొండ మత్స్యకారుల సంఘం సభ్యులు

నందికొండ, నంబర్ 3 : స్వరాష్ట్రంలో మత్స్యకారుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి బతుకుల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని నందికొండ మత్యకారుల సంఘం అధ్యక్షుడు రమణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన 27 లక్షల చేప పిల్లలను శుక్రవారం హిల్ కాలనీలోని దయ్యాల గండి సమీపంలో కృష్ణానదిలో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉచితంగా చెరువుల్లో చేప పిల్లలను వదలడంతో మత్స్య సంపద బాగా పెరిగిందని, దాంతో మత్స్యకారులకు జీవనోపాధి లభించి వలసలు తగ్గాయన్నారు. దాంతో పాటు మత్స్యకార్మికులకు వలలు, వాహనాలు, కేజ్ కల్చర్ యూనిట్లును బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ ఫీల్డ్ అసిస్టెంట్ మధు, సంఘం కార్యదర్శి తాతారావు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సభ్యులు వెంకటేశ్, బావోజీ, లక్ష్మి, కోదండం పాల్గొన్నారు.